తెలంగాణా రాష్ట్ర ఉన్నత న్యాయస్థానము, హైదరాబాద్

గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ ఎం.ఎస్. రామచంద్ర రావు

సి.ఆర్.పి. నెంబర్లు. 894, 895 & 897/2020

**ఉమ్మడి ఉత్తర్వు:-**

ఈ మూడు రివిజన్లు ఒకే దావా నుండి, ఒకే పార్టీల మధ్య వచ్చుట వలన మరియు అందుచేత ఒకే ఉత్తర్వు ద్వారా పరిష్కరించబడినవి.

2. XI అదనపు ముఖ్య న్యాయమూర్తి సిటీ సివిల్ కోర్టు, హైదరాబాద్ నందున్న ఓ.ఎస్.నెం. 106/2020లోని ప్రతివాది, రివిజన్ పిటిషనులో అర్జీదారుడు.

**దావాలో ప్రతివాదులు/వాదుల యొక్క కేసు**

3. ఇండియాలో తయారైన విదేశీ మద్యము (ఐఎమ్ఎఫ్ఎల్) తో పాటు, మత్తు పానీయములు ఉత్పత్తి, మరియు విక్రయ వ్యాపారములో ఉన్నట్లు;'ఆఫీసర్స్ చాయిస్','ఆఫీసర్స్ చాయిస్', బ్లూ; ఆఫీసర్స్ చాయిస్', బ్లాక్' మొదలగు వివిధ ట్రేడ్ మార్కులు మరియు లేబుల్స్ క్రింద మత్తు పానీయములు విక్రయము చేయుచున్నట్లు, అర్జీదారునిపై వివాదము చేయుచు దావాను వేసెను. తన గత అధికారి నుండి తేది. 26-02-1991 ఒప్పగింత దస్తావేజు ద్వారా 'ఆఫీసర్స్ చాయిస్' ట్రేడ్ మార్కు పొందినట్లు; తాను 1988 నుండి దానిని ఉపయోగించు కుంటునట్లు;ప్రత్యేకమైన ప్యాకేజింగ్ ; వాటి విశిష్టమైన శ్రేష్టతమొదలైన వాటి ఫలితముగా పేర్కొనిన ట్రేడ్ మార్కును తన ఉత్పత్తులలో వాడుకుంటునట్లు అవి ప్రసిద్ధి మరియు ఖ్యాతిని పొందినట్లు తెలిపెను.

ఇంగ్లీష్ భాషలోనేకాక, ఇతర భాషలలో ఉన్న వాద పత్రములోని పేరా-9లో పేర్కొనబడినట్లు 'ఆఫీసర్స్ చాయిస్' మరియు దాని ఇతర రకముల ట్రేడ్ మార్కు రిజిస్ట్రేషను తాను పొందియున్నట్లు, అవి ఇంకను కొనసాగుతున్నట్లు మరియు అట్టి చిహ్నములపై యాజమాన్య హక్కులు కల్గియున్నట్లు; వ్యాపార వేషధారణ/ లేబుల్, తాను వాడుతున్న 'ఆఫీసర్స్ చాయిస్'నకు వాడబడిన విశిష్టమైన రంగుల కలయిక యొక్క డిజైను అక్షరముల పొందిక, కాపీ రైట్ చట్టము, 1957 సెక్షన్ 2(సి) యొక్క భావర్ధములో అవి "అసలైన కళాకృతి' మరియు తాను అట్టి కాపీ రైటుకు యజమాని, కాపీరైట్ చట్టము 1957లోబడి వాద పత్రములో చెప్పబడిన 11వ పేరాలో పేర్కొన్న తన లేబుళ్లను

రిజిస్ట్రరు చేసినట్లు,లేబుళ్లలో ఒకటి ఎరుపు, తెలుపు మరియు బంగారు/పసుపు రంగుల కలయిక ఉన్నదని, ప్రస్తుత ప్రతివాది, వివాదము వేసెను.

4. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణా రాష్ట్రములలో మద్యం బ్రాండ్లు, మరియు ఉత్పాదనలను ఉత్పత్తి దారుడు, విక్రయదారుడని; ప్రతివాదుల "ఆఫీసర్స్ చాయిస్" ట్రేడ్ మార్కు, ఆహార్యము, మరియు లేబుళ్లుగా గుర్తింపబడు మరియు వాటివలెనే ఉన్న,"మంజీరా క్లాసిక్ నెం.1 విస్కీ","మంజీరా క్లాసిక్ రిజర్వ్ విస్కీ" మరియు "మంజీరా స్పెషల్ రిజర్వ్ విస్కీ" లేబుళ్లను ఆ రాష్ట్రములలో వాడుతున్నట్లు; నిజాయితీ లోపించిన మరియు విశ్వసించతగని అర్జీదారుని యొక్క ఇట్టి ప్రవర్తన, ప్రతివాదుల పరపతి మరియు పేరు ప్రఖ్యాతులపై ఆధారపడి బ్రతకాలను కొరికను నిరూపించునని, ప్రతివాదుల లేబుళ్లతో మోసపూరితం గాను, గందరగోళ పర్చు విధంగాను,పిటిషనర్ యొక్క లేబుళ్లు అదే విధంగా ఉన్నాయని మరియు ప్రతివాదుల ఉమ్మడి చట్టము హక్కులు మరియు చట్టబద్దమైన హక్కులకు భంగమని ప్రతివాదుల వాదన.

5. అందువలన, ప్రతివాదులు (ఎ) "ఆఫీసర్స్ ఛాయిస్" మరియు వాటి వివిధముల యొక్క రిజిస్ట్రరు చేయబడిన కాపీ రైట్ ఉల్లంఘన నుండి అర్జీదారుని నిరోధించుచూ; (బి) కాపీ రైట్ ఉల్లంఘించుట నుండి పిటిషనరును నిరోధించుచూ, (సి) " మంజీరా క్లాసిక్" మరియు " మంజీరా స్పెషల్" లేబుళ్లతో, ఉత్పత్తి, అమ్మకము, ఎగుమతి మొదలగునవి చేయుట నుండి పిటిషనరును నిరోధించుట మరియు పిటిషనర్ల యొక్క సరుకు వ్యాపారము ప్రతివాదులకు చెందినవనిపించు " నమ్మించి జరిగిపోవునట్లుగా" దారితీయు,అయోమయము లేక మోసము కలిగించుటకు కారణము కాగల ఎటువంటి నష్టములు మొదలగునవి కలుగచేయుట నుండి,శాశ్వత ఇంజక్షన్ కోరినారు.

**పిటిషనర్ యొక్క వ్రాత పూర్వక వాంగ్మూలము:-**

6. చెప్పబడిన, అంశములను తిరస్కరిస్తూ మరియు కొనసాగుతున్న రూపములో ఉన్న చిహ్నములు మరియు లేబుళ్లు "మంజీరా క్లాసిక్" మరియు "మంజీరా స్పెషల్" యొక్క తన వాడుకను సమర్ధించుకొనుచు పిటిషనరు వ్రాత పూర్వక వాగ్మూలమును దాఖలు చేసెను.

**ఐ.ఏ.నెంబర్లు.401, 402 మరియు 403 సిపిసి ఆర్డరు 39 రూల్ 1 మరియు 2 క్రింద వేయబడినవి.**

7. తన“ ఆఫీసర్స్ చాయిస్” ట్రేడ్ మార్కు అతిక్రమణ నుండి అర్జీదారుని నిరోధించుచూ, తాత్కాలిక ఇంజక్షన్ కొరకు సిపిసి ఆర్డర్ 39 రూల్స్ 1 మరియు 2 క్రింద పెండింగులో, ఉన్న దావాలో ఐ.ఏ.నెం. 401/2020; తన సరుకు మరియు వ్యాపారము, ప్రతివాదికి చెందినదేమో అన్నట్లు “నమ్మించి జరుపుట” నుండి అర్జీదారుని నిరోధించుటకు, సిపిసి ఆర్డర్ 39, రూల్స్ 1 మరియు 2 క్రింద ఐ.ఏ.నెం.402/2020 ప్రతివాది ద్వారా దాఖలైనది; మరియు అర్జీదారును, ప్రతివాది యొక్క కాపీ రైట్ అతిక్రమణ నుండి నిరోధించుటకు సిపిసి ఆర్డర్ 39 రూల్ 1మరియు 2 క్రింద ఐ.ఎ.నెం. 403/2020ల దాఖలైనది.

8. పేర్కొనబడిన దరఖాస్తులను వ్యతిరేకించుచూ తేదీ.06-07-2020 న అర్జీదారుని కౌంటర్ అఫిడవిట్లు దాఖలు చేయబడినది.

9. తేది. 13-07-2020న ప్రతివాదుల ద్వారా కౌంటర్ అఫిడవిట్ నకు ప్రత్యుత్తరము వేయబడినది.

10. ప్రతివాదుల ద్వారా మూడు ఐఎలలోను లిఖిత పూర్వక వాదనలు సమర్పించబడినవి.

**ఐ.ఏ.నెంబరులు. 489, 490 మరియు 491/2020**

11. ఐ.ఏ.నెంబర్లు. 401,402 మరియు 403/2020లో కౌంటర్ అఫిడవిట్ వేయునపుడు, అందలి పేరా సంఖ్యలు సూచించునపుడు,అజాగ్రత్త వలన జరిగినట్లుగా వివాదము చేయుచూ, తేది. 07-08-2020 నాడు, ఐ.ఏ.నెం. 401/2020లో ఐ.ఏ.నెం.489/2020, ఐ.ఏ.నెం. 402/2020 లో ఐ.ఏ.నెం.490/2020 మరియుఐ.ఏ.నెం.403/2020లోఐ.ఏ.నెం.491/2020,లను సిపిసి ఆర్డర్ VI రూల్ 17 క్రింద అర్జీదారుడు వేసినాడు, ఈ సవరింపులు క్రింది స్థాయిలో జరిగినట్లు మరియు టైపు చేయుటలో పొరపాట్లుగా పేర్కొనిన కౌంటర్ అఫిడవిట్ లో సూచించబడిన పేరా సంఖ్యలు సవరించుటకు పిటిషనర్లను అనుమతించుట అవసరము.

**ప్రతివాదులు వేసిన కౌంటర్-అఫిడవిట్లు;**

12. ఈ దరఖాస్తులను వ్యతిరేకిస్తూ 2020 యొక్క ఐఏనోస్. 489,490 మరియు 491 లకు ప్రతివాది కౌంటర్ అఫిడవిట్లు దాఖలు చేశారు.

13. దావాలోని "వాదనలు" అనగా దావా(ప్లైంట్) , మరియు రిటెన్ స్టేట్ మెంట్ కు మాత్రమే సిపిసి లోని ఆర్డర్ VI రూల్ 17 లు వర్తించునని ఐ.ఏ.నెంబర్లు. 401, 402 లు మరియు 403/2020లను సవరించుటకు, సిపిసి ఆర్డర్ VI రూల్ 17ల క్రింద అర్జీదారుడు రక్షణ కోరజాలరని, పేర్కొనబడిన దరఖాస్తులు నిర్వహింపబడవని ప్రతివాదన చేయబడినది.

14. ఐ.ఏ.నెంబర్లు. 401,402, మరియు 403/2020లలో అర్జీదారుడు వేసిన కౌంటర్ అఫిడవిట్ లో, కొన్ని అంగీకారములు ఉన్నవని, వెనుక దారిన వాటిని వెనుకకు తీసుకునుటకు, సవరణ దరఖాస్తులు వేయుట ఒక చతురతతో కూడిన యుక్తియని కూడా ఆరోపించబడినది.

ఈ దరఖాస్తులు వేయుట న్యాయ ప్రక్రియ దుర్వినియోగము అని పేర్కొనబడినది.

**సవాలు చేయబడిన క్రింది కోర్టు ఉత్తర్వు:**

15. తేది. 07-08-2020 వేరు వేరు ఉత్తర్వులు ద్వారా క్రింది కోర్టు ఐ.ఏ.నెంబర్లు. 489, 490, మరియు 491/2020 లను కొట్టి వేసినది.

16. అఫిడవిట్ అనునది ప్రమాణముపై చేసిన ప్రకటయని అది న్యాయవాదిచే ధృవీకరించబడినదని, మరియు అందువలన సిపిసి ఆర్డర్ VI రూల్ 17 ల రక్షణ క్రింద, దాని సవరణ అనుమతింపబడదని కూడా పేర్కొనబడినది.

17. అర్జీదారుడుకౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసిన తరువాత, వ్యాపారంలో ట్రేడ్ మార్కు యొక్క తొలి వినియోగదారుడు, లేక ప్రతివాది సంపాదించిన ప్రసిద్ధి, లేక ట్రేడ్ మార్కు నమోదు యొక్క చెల్లుబాటు, కాదనుటలో అర్జీదారుని విఫలత ఉన్నట్లు, వాదన చేయుచూ లిఖిత వాదనలతో పాటుగా ప్రతిప్రమాణ పత్రమును దాఖలు చేసెను, మరియుప్రతిప్రమాణ పత్రము తయారు చేయుటలో కొన్ని యంత్ర సహాయ ముద్రణలో తప్పులున్నట్లుగా అర్జీదారుని వాదన స్వీకరింపబడజాలదని చెప్పబడినది.

18. క్రింది కోర్టు, ఎ. గోవిందస్వామి మరియు ఇంకొకరు మరియు ఎస్.సరవణకుమార్1 మరియు జై భారత్ ప్లైవుడ్ మరియు హార్డ్ వేర్, హైదరాబాద్ మరియు వినోద్2 తీర్పులపై ఆధారపడినారు.

1 (2014) 2 ఏం.డబ్ల్యు.ఎన్ (సివిల్)3782 (2010)2 ఎ.ఎల్.డి. 702 ప్రస్తుత సిఆర్పిలు

19. ఐ.ఎ.నెంబర్లు.401, 402, మరియు 403/2020లలో సవరణలు అనుమతిని తిరస్కరిస్తూ, ఐ.ఎ.నెంబర్లు.489, 490, మరియు 491/2020 లను కొట్టివేయుచూ జారీ చేసిన క్రింది కోర్టు ఉత్తర్వులను సవాలు చేస్తూ ప్రస్తుత సిఆర్.పిలు అర్జీదారునిచే దాఖలు చేయబడినవి.

20. శ్రీయుతులు ఆర్.ఎస్. అస్సోసియేట్స్ మరియు శ్రీ నాగదీపక్, న్యాయవాదుల తరపున శ్రీ ఎస్.రవి,అర్జీదారుని న్యాయవాది, మరియు శ్రీ సునీల్ బి.గాను ప్రతివాది తరపున గౌరవ న్యాయవాది వాదన వినుట జరిగినది.

**కక్షిదారుల న్యాయవాదుల వివాదాలు**

21. ఇంటర్ లాకేటరీ అప్లికేషన్లలో దాఖలు చేసిన అఫిడవిట్లకు సవరణలు ఉండరాదని అభిప్రాయపడుటలో క్రింది కోర్టు తప్పు చేసినదని, అర్జీదారుని గౌరవ న్యాయవాది వాదించినారు.

దావాలో గానీ, ఐ.ఎ.నెంబర్లు. 401, 402, మరియు 403/2020 తాత్కాలిక నిషేధాజ్ఞ ధరఖాస్తులలో గాని నొక్కి పేర్కొన్న అంశములపై ఎప్పుడు, ఏ విధమైన అర్జీదారుని ఒప్పుదల లేదని కూడా, ఆయన వాదించినారు.ఆయన ప్రకారము, అర్జీదారులు ఐ.ఎ.నెంబర్లు.401, 402, మరియు 403/2020లలో కౌంటర్–అఫిడవిట్లను రూపొందించేటప్పుడు , ప్రతివాదిచే దావాలో ఇవ్వబడిన పేరా సంఖ్యలను పొరపాటుగా జరిగిన తప్పుల వలన వాటి బదులు ఐ.ఏ.నెంబర్లు. 401, 402 మరియు 403/2020లలో ఇవ్వబడిన అఫిడవిట్లో సూచించబడినది, పేర్కొన్నకౌంటర్–అఫిడవిట్లను సవరింపు అనుమతింపబడని ఎడల, అర్జీదారునికి తీవ్ర నష్టము కలుగును.

22. క్రింది కోర్టు జారీ చేసిన ఉత్తర్వును గౌరవ ప్రతివాది న్యాయవాది బలపర్చెను.

**న్యాయస్థానము ద్వారా విచారణ**

23. కక్షిదారుల యొక్క వాద ప్రతివాదనలను గమనించాను.

24. నేను మొదటి, సిపిసి ఆర్డర్ VI రూల్ 17 యొక్క రక్షణ కోరుతూ ఇంటర్ లోక్యుటరీ అప్లికేషన్లలో దాఖలైన అఫిడవిట్ ను సవరించరాదను, ప్రతివాది న్యాయవాది యొక్క వాదనతో వ్యవహరించెదను.

25. నిస్సందేహముగా సిపిసి ఆర్డరు VI రూల్–17 "వాదనలు"కు సవరణను సూచించును.సాధారణముగా "వాదము" అను పదము ఈ దావాలోని వాద పత్రము మరియు లిఖిత వాగ్మూలములను తెలియ చేయును.సాంకేతికముగా,ఇంటర్ లాకేటరీ అప్లికేషన్ లో దాఖలు చేసిన అఫిడవిట్ ఒక వాద పత్రము లేక లిఖిత వాగ్మూలమునకు సమానమైనది కాక పోవచ్చును.

26. కానీ మేము సెక్షన్ 141 సిపిసి ను పరిగణలోనికి తీసుకోనవల్సి యుండును, అది పేర్కొనినది :

"141. వివిధ న్యాయ ప్రక్రియలు:– అన్ని సివిల్ అధికార పరిధిలోని ఏ కోర్టు న్యాయ ప్రక్రియలోనైనా దావాకు సంబంధించి,కోడ్ లో ఇవ్వబడిన ప్రక్రియ ఎంతవరకు అన్వయించవచ్చునో అంత అనుసరించవల్సినదే. "

వివరణ .........

27. ఇంటర్ లాకేటరీ అప్లికేషన్ అనునది నానావిధ వ్యవహారము మరియు సెక్షన్ 141, సిపిసి, దావాకి సంబంధించిన వ్యవహారము అటువంటి ఇంటర్ లాకేటరీ అప్లికేషన్ లను కూడా అన్వయించుట అనుమతించును.

28. గున్నం వెంకటేశ్వరావు మరియు వెచ్చ వనజకూమారి మరియు ఇతరులు3 తీర్పులో, డబ్బు తిరిగి రాబట్టుకొను దావాలోని ఏకైక వాది, దావా పెండింగులో వుండగా చనిపోయినాడు.

చనిపోయిన వాదికి ముగ్గురు కొడుకులు మరియు ముగ్గురు కూతుళ్లు.మృతునిచే తన కనుకూలముగా వ్రాయబడినట్లు చెప్పబడుతున్న వీలునామా ఆధారముపై అతని చట్టపూర్వక ప్రతినిధిగా దావాలో చేరుటకు, అతని ఒక కుమార్తె వెచ్చా వనజకూమారి (రివిజనులో ప్రతివాది) సి పిసి ఆర్డర్ 22 రూల్ 3 క్రింద ఐ.ఎ. దాఖలు చేసెను.

తాను ఒక్కతే ఏకైక చట్టబద్ధమై వారసురాలు కాదు, మరియు ప్రతివాది యొక్క ముగ్గురు ఇతర సోదరులు మరియు ఇద్దరు అక్క చెల్లెళ్లు ఉన్నారని, వారు కూడా చట్టబద్ధమైన వారసులేనని వాదన చేయుచూ, రివిజనులోని అర్జీదారుడు, పేర్కొనిన దరఖాస్తును వ్యతిరేకించెను.

అప్పుడు, ప్రతివాది వనజకూమారి, ఆమె ముగ్గురు సోదరులను మరియు సోదరిమణలను, సిపిసి ఆర్డరు XXII రూల్ 3 క్రింద ఇంతకు ముందు వేసిన ఐఏలో చేర్చుటలో ఐఏనెం. 847/2001 దాఖలు చేసెను.

ఈ దరఖాస్తును విచారణ కోర్టు స్వీకరించినది.సదరు విచారణ కోర్టు యొక్క ఉత్తర్వును ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానములో రివిజన్ దాఖలు చేయబడినది.

సిపిసి ఆర్డర్ 1 రూల్10, కేవలం దావాలకు మాత్రమే వర్తిస్తుందని మరియు సిపిసి ఆర్డర్ XXII రూల్ 3కి లోబడు ఇతర దరఖాస్తు వంటి దరఖాస్తులకు కాదని, అర్జీ దారుడు వివాదము చేసెను.

3 2004 (4) ఏఎల్డి 786సిపిసి సెక్షన్ 141 పై ఆధారపడుతూ, మరియు దావాలకు సంబంధించి అందించిన ప్రక్రియ అంతే సమానంగా వివిధ న్యాయ ప్రక్రియలను కూడా అన్వయించునను, ఈ వివాదమును ఉన్నత న్యాయస్థానము తిరస్కరించినది.ముగ్గురు సోదరులను మరియు ఇద్దరు సోదరిమణులను దావాలో చేర్చుకొనుచూ జారీచేసిన విచారణ కోర్టు యొక్క ఉత్తర్వును సమర్ధించి మరియు రివిజన్ ను కొట్టి వేసినది.

29. యాలే మల్లేషప్ప మరియు ఇతరులు మరియు చిన్న హోతూర్ బాలే ఎరమ్మ4 తీర్పులో, దావాలోని ఒక కక్షిదారుని ప్రేరణపై, సాక్షికి సమన్లు జారీ కొరకు వ్యవహరించు సిపిసి ఆర్డర్ XVI రూల్ 1 అంతే సమానంగా సిపిసి ఆర్డర్ 39 రూల్ 1 మరియు 2 కి లోబడు దరఖాస్తులను కూడా వర్తించునని, ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానము నిర్ణయించినది.

అక్కడ సెక్షన్ 141 సిపిసి కూడా అమలు చేయబడింది మరియు రెగ్యులర్ సూట్ లో అనుసరించే విధానాన్ని ఇంటర్ లాకేటరీ విషయాలకు కూడా అన్వయించవచ్చు.

30. అందువలన, సిద్ధాంతము విషయముగా, సిపిసి సెక్షన్ 141 దృష్ట్యా, సిపిసిలోని ఆర్డర్ VI రూల్ 17 ఎదైతే సాధారణముగా దావాలకు వర్తించునో, అది సిపిసి ఆర్డర్ 39 రూల్ 1 మరియు 2 వంటి ఇంటర్ లాకేటరీ అప్లికేషన్లకు అన్వయించదని చెప్పజాలము.

31. ఒక అఫిడవిట్ లో చేయబడిన స్టేట్ మెంట్, న్యాయవాదిచే కూడా ధృవీకరించబడినదో, దానిని సవరించుటకు అనుమతించరాదు మరియు తదుపరి వాగ్మూలము ఇవ్వదల్చినచో కేవలము అడిషనల్ కౌంటర్ అఫిడవిట్ వేయుటకు మాత్రమే అనుమతించవలెనని, నిస్సందేహంగా ఎ.గోవింద స్వామి (పైన 1వ) తీర్పులో ఒక పరిశీలన చేయబడినది.

32. ఈ అభిప్రాయమును అనుసరించుటకు గౌరవనీయ న్యాయమూర్తి ఉన్నత న్యాయస్థాము యొక్క గత తీర్పులను పేర్కొనలేదు.

4 2004 (6) ఏ ఎల్ డి 285 అసలు న్యాయప్రక్రియ, అనగా దావాలో వాదనలను సవరించ వీలున్నపుడు, దావాలోని ఇంటర్ లాకేటరీ అప్లికేషన్ లో వేసిన అఫిడవిట్ ను ఎందుకు సవరించరాదో, దానికి గల కారణము నాకు కనుపించుటలేదు.

న్యాయస్థానము యొక్క అనుమతి పొందిన తరువాత, అటువంటి సవరణ న్యాయస్థానము యొక్క ఉత్తర్వు ద్వారా చేయబడినప్పుడు, ఒక అఫిడవిట్ లో ఉన్న కక్షిదారుని ప్రమాణ పూర్వక వాగ్మూలము సవరణ నుండి నిషేదించు నటువంటి ఏవిధమైన సాంకేతిక అభిప్రాయము స్వీకరించరాదు.

ఒకసారి సవరణ అనుమతించబడినపుడు, కక్షిదారుడు ఎవరైతే సవరణను అనుమతి పొందినారో, అసలు అఫిడవిట్ లో ఇవ్వబడినట్లు గానే, అవే సవరణలు పొందుపర్చుచూ, మరియు తాజా అఫిడవిట్ ను వేయును, మరియు సవరించబడిన అఫిడవిట్ ను కూడా ఒక న్యాయవాది ద్వారా ధృవీకరించబడును.

33. అందువలన, మద్రాసు ఉన్నత న్యాయస్థానము యొక్క, పేర్కొనిన తీర్పులోని అభిప్రాయము నేను ఆమోదించను. అంతేకాక, పేర్కొనిన తీర్పు ఒక సమ్మతింప చేయునది మాత్రమే మరియు ఈ న్యాయస్థానమును బద్దుని చేయజాలదు.

34. ఐ.ఎ.నెంబర్లు 401, 402, మరియు 403/2020లో తొలుత వేసియున్న కౌంటర్ అఫిడవిట్ లో అర్జీదారునిచే చేయబడిన ఆరోపణ అంగీకారములు గురించిన ఇతర వాదమునకు

వచ్చినట్లయితే తీసివేయబడి యుండి, అర్జీదారునిచే కోరబడిన సవరణలు అనుమతించబడినట్లయితే, ప్రతివాది యొక్క న్యాయవాది పేర్కొన్న వివాదముతో నేను అంగీకరించను.

35. లిఖిత వాంగ్మూలము(రిటెన్ స్టేట్ మెంట్) ను నేను పరిశీలించినాను, మరియు ప్రతివాది వాదించిన విధంగా అర్జీదారుని అంగీకారము అందులో లేదు.

36. కౌంటర్ అఫిడవిట్ తయారు చేయునపుడు, పొరపాటున చెప్పబడిన ఐ.ఏలలోని అఫిడవిట్ కు బదులు, అర్జీదారుడు వాద పత్రములోని అనుగుణమైన పేరాలను సూచించెనను కేవలం కారణముపై, ఐ.ఏ.నెంబర్లు.401, 402 మరియు 403/2020లతో పాటు వేసిన అఫిడవిట్ లోని విషయము నుండి అర్జీదారుని యొక్క ఎటువంటి అంగీకారమును ఊహించజాలము నా అభిప్రాయములో, విచారణ కోర్టు ద్వారా అర్జీదారుడు అంగీకరించినట్లుగా ఊహించబడుట, వ్యాజ్యము యొక్క వాస్తవములు మరియు పరిస్థితులలో స్పష్టముగా అక్రమమైనది మరియు నిరాధారమైనది.

37. ఆ ప్రకారముగా, సిఆర్పిలు అనుకూలముగా పరిష్కరించబడినవి;XI అదనపు ముఖ్య న్యాయమూర్తి, సిటి సివిల్ న్యాయస్థానము, హైదరాబాద్ యొక్క ఐ.ఏ.నెంబర్లు. 489,490 మరియు 491/2020లోని తేది. 07-08-2020 నాటి ఉత్తర్వులు రద్దు చేయబడినవి; మరియు సదరు ఐఎలు స్వీకరించబడినవి. ఈ ఉత్తర్వు నకలు అందిన రెండు వారములు (2వారములు) లోపల, పేర్కొన్న ఐఎలలో సవరించిన కౌంటర్ అఫిడవిట్ లు వేయుటకు అనుమతించిన తరువాత, క్రింది న్యాయస్థానము, ఐఎ.నెంబర్లు. 401, 402, మరియు 403/2020 లను పరిష్కరించవలెను. ఖర్చులు లేవు.

తదుపరి, ఇతర దరఖాస్తులు ఏవైనా పెండింగ్ లో ఉన్నట్లయితే అవి ముగింపబడినది.

**న్యాయమూర్తి, ఎం.ఎస్. రామచంద్ర రావు**

**తేదీ: 01.09.2020**

**గమనిక: ఎల్ఆర్ కాపీలు గుర్తించబడాలి.**